న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

విజయవాడ బార్ అసోసియేషన్ కు చెందిన బార్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులకు రాష్ట్ర సిబి సిఐడి పోలీసులు నోటీసులు జారీ చేయడంపై రామచంద్రపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సోమవారం కోర్టు విధులు బహిష్కరించిఅసోసియేషన్ కార్యాలయం వద్ద పోలీసులచర్యకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాడ్రేవుసాయి ప్రసాద్, సహాయ కార్యదర్శి చిన్నం వీరెడ్డి, ఉపాధ్యక్షులు పి. సత్యనారాయణ, కోశాధికారి చక్రవర్తి,, జూనియర్ న్యాయవాదుల ప్రతినిధి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి -అమలాపురం

స్పందనలో అర్జీదారుల నుంచి స్వీకరించిన అర్జీల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందనహాల్ నందు జిల్లా స్థాయి అధికారులతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి జివి.సత్యవాణి లు అర్జీదారుల నుంచి 230 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్ర మానికి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను విన్నారు. అనంతరం సంబంధిత సమస్య మండల స్థాయికి చెందినది అయితే వెంటనే మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదించి అక్కడక్కడ పరిష్కార మార్గాలు చూపారు. తొలుత వెల్లి సావిత్రి మెమోరియల్

అర్జీలు స్వీకరిస్తున్న హిమాన్షు శుక్లా

ఎడ్యుకేషనల్ సొసైటీ తులిప్స్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో అంబే ద్కర్ భవనం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ కార్యక్ర మంలో పంచాయతీరాజ్ ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇలు కె.చంటిబాబు, సిహెచ్ఎన్వి.కృష్ణారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, జిల్లా సహకార అధికారి రాధాకృష్ణారావు, జిల్లా గహ నిర్మాణ సంస్థ ఇంజినీర్ సిహెచ్.బాబురావు, పలువురు జిల్లా శాఖా అధికారులు పాల్గొన్నారు.

ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

మండపేట కపిలేశ్వరపురం మండలంలోని తాతపూడి శివారు పెరుగులంక వద్ద జరుగుతున్న ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలపై ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అమలాపురంలోని స్పందన లో కలెక్టర్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రతి ఏడాది వచ్చే గోదావరి వరదల సమయంలో లంక గ్రామాలు గోదావరి నది ప్రవాహానికి కోతకు గురికాకుండా కాపాడే పెరుగులంక వద్ద రూ.కోట్లు విలువచేసే మట్టి, ఇసుకను కొందరు అక్రమంగా తరలిస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియపరచినప్పటికీ పెడచెవిన పెట్టడంతో కలెక్టర్ కు ఫిర్యాదు చేశానని ఎంఎల్ఎ తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి మట్టి, ఇసుక మైనింగ్ ను నిలుపుదల చేసి నదీ ప్రవాహానికి వేసిన అడ్డుకట్టను వెంటనే తొలగించవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారన్నారు.

సహకార ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డిమాండ్

కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

ధర్నాలో పాల్గొని మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు సహకార సంఘాల ఉద్యోగులు పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అన్ని కలెక్టరు కార్యాలయాల ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా ధర్నా నిర్వహిస్తున్నామని యూనియన్ నాయకులు రామచంద్ర రావు తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో పని చేస్తున్న ఉద్యోగులకు జిఒ 36 ప్రకారం జీతాలు అమలుపర్చుట లేదనీ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల చట్టాన్ని సవరిస్తూ నిర్ణయం తీసుకున్నదన్నారు. ఇవి సహకార రంగ మనుగడకు దెబ్బ తీసేవిగా ఉన్నాయని అన్నారు. సిఐటియు నాయకులు కష్ణవేణి మాట్లాడుతూ పిఎసియస్‌ల్లో 50 శాతం వాటాలను ప్రయివేటు వ్యక్తులకు, కంపెనీలకు ఇస్తూ రైతుభరోసా కేంద్రాలను పిఎసియస్‌ల్లో విలీనం చేస్తూ 1964 చట్టానికి చేసిన సవరణలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు దుర్గాప్రసాద్, బలరాంలు మాట్లాడుతూ జిఒ36, జిఒ 90 ప్రకారం వేతనాలను ఇతర బెనిఫిట్స్ లను వెంటనే అమలు చేయాలనీ ఏప్రిల్ 1 2019 నాటి వేతన సవరణ వెంటనే చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ధాన్యం సేకరణలో ఇబ్బందులను తొలగించాలనీ సహకార సంఘ ఉద్యోగులు కోరారు. జిఒ6 లో పేర్కొన్న ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి 62 సంవత్సరముల పదవీ విరమణ వయస్సు పెంచాలన్నారు. పిఎసియస్‌లకు ఇన్‌కమ్ టాక్స్ పూర్తిగా మినహాయింపును ఇవ్వాలన్నారు. టిడియస్‌లో వున్న ఇబ్బందులను తొలగించాలనీ ఇప్పటికే బ్యాంకులు వసూలు చేసిన టిడియస్ మొత్తాలను తిరిగి సంఘాలకు జమ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో పెంకే సత్య నారాయణ, బొబ్బా సుబ్ర హ్మణ్య చౌదరి,మట్ట పర్తి జయరామ్ ,మేడిచర్ల రామలింగేశ్వర రావు,కుంపట్ల అయ్యప్ప నాయుడు పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్హులకు అందని వేట నిషేధ పరిహారం

ప్రజాశక్తి-కాట్రేనికోన

మత్స్యకారులకు వేట నిషేధ కాలంలో అందించే మత్స్యకార భరోసా అర్హులకు అందడంలేదు. దీంతో వారు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళితే.. మత్స్యకారులకు వేట నిషేధ కాలంలో అందించే మత్స్యకార భరోసా కోసం లబ్ధిదారుల గుర్తింపు సర్వేను సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న సముద్ర తీరప్రాంత మండలాల్లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఏటా మత్స్య సంపద వద్ధి కోసం ఏప్రిల్ నెల 14 నుంచి జూన్ 15 వరకు సముద్రంలో వేట నిషేదాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. ఆ కాలంలో మత్స్యకారులకు జీవన భృతి కింద మత్స్యకార భరోసా పథకంలో 21 నుంచి 60 ఏళ్ల లోపు మత్స్యకారులకు రూ.10 వేలు సాయంగా అందజేస్తుంది. దీనితో పాటు బోటు యజమానులకు డిజిల్ పై రూ.9 సబ్సిడీని కుడా అందిస్తుంది. దీన్ని ప్రతి ఏటా క్రమం తప్పకుండా అందించేందుకు ఏప్రిల్లో లబ్ధిదారుల గుర్తింపు సర్వే నిర్వహిస్తున్నారు.

దీనిలో భాగంగా సోమవారం కాట్రేనికోన మండలం బలుసుతిప్పలో బోటుల సర్వే నిర్వహించారు. మోటర్ బోటుపై యజమాని మరో ఐదుగురు వ్యక్తులు సహాయకులుగా(కళాసిలు) ఉంటారు. వారందరికి కుడా మత్స్యకార భరోసా సాయం అందుతుంది. సర్వేలో భాగంగా బోటు యజమాని, దానిపై పని చేస్తున్న ఐదుగురు సహాయకులను బోటుపై నిలబెట్టి ఫొటో తీసుకుని మత్స్య శాఖ అధికారులు వివరాలు నమోదు చేసుకుంటారు. దీన్ని ఆసరగా చేసుకున్న బోటు యజమానులు సహాయకుల పేర్లను తమకు నచ్చిన వారిని పెట్టుకుని ఫొటోలు దిగారు. దీనికి కోసం కొందరు బోటు యజమానులు ఒక్కొక్క సహాయకుడి నుంచి రూ.5 వేలు వసూలు చేశారు. ఇంతకాలం తమ బోటుపై పని చేసిన వారిని కాకుండా దూర ప్రాంతాల్లో ఉంటున్న వారిని, అసలు వేటకు వెళ్ళని వారిని తీసుకు వచ్చి ఫొటోలు తీయించడంతో ఇంత కాలం వారి వద్ద పని చేసిన సహాయకులు లబోదిబో మంటున్నారు. తమకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ విషయాన్ని గ్రామ పెద్దలకు మొరపెట్టుకున్నారు. ప్రతి ఏటా తామే ఆ బోట్లపై పని చేస్తున్నామని గతంలో పలు మార్లు మత్స్యకార భరోషా పొందామని లబ్ధిదారులు చెబుతున్నారు. ఏటా సాయంగా అందుతున్న మొత్తంలో కొంత సొమ్మును బోటు యజమానులకు ఇస్తున్నామని అయినప్పటికీ ఈ ఏడాది తమపై బోటు యజమానులు కక్ష గట్టి తమకు భరోసా దక్కకుండా చేస్తున్నారని వాపోయారు. ఈ ఏడాది కుడా మత్స్యకార భరోసా పడిన తర్వాతా రూ.2 వేల చొప్పున బోటు యజమానులకు ఇచ్చేవిధంగా ఒప్పందం చేసుకున్నామని, దాన్ని ఉల్లంఘించి ఆ మొత్తాన్ని రూ.5 వేలకు పెంచి, భరోసాతో సంబంధం లేకుండా ముందుగా సొమ్ము ముట్ట జెప్పిన వారి పేర్లను సర్వేలో చేర్చారని ఆరోపించారు. దీనివల్ల బలుసుతిప్పలో వేటపై ఆధారపడి జీవించే వారికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. బలుసుతిప్పలో 413 మోటార్ బొట్లు ఉండగా దానిలో సగానికి పైగా బోట్లలో గ్రామంకు సంబంధం లేని వ్యక్తులేనన్నారు. సుమారు వెయ్యి మంది వరకు పల్లం ఇతర ప్రాంతాల వారు వచ్చి ఫొటోలు దిగారని దాంతో తమకు సాయం అందకుండా పోతుందని మునుపటి లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు. ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా బోటు పై ఫఒటో దిగేందుకు వెళితే నీ పేరు తీసేసాం లేదని కాగితాలు చించి వేసారని గత లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై పూర్థి స్థాయిలో విచారణ నిర్వహించి గత ఏడాది మత్స్యకార భరోసా అందించిన జాబితా ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేయాలని బలుసుతిప్ప గ్రామస్తులు కోరుతున్నారు.

జిల్లాలో 389 కేంద్రాల్లో ధాన్యం సేకరణ

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో 389 కేంద్రాల ద్వారా ధాన్య సేకరణ చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి వివిధ మండలాలకు చెందిన తహాశీల్దార్లు, ఎంపిడిఒలు ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్పందన, రీ సర్వే గహ నిర్మాణం, రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో అర్జీలను గడువులోగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గహ నిర్మాణ సంస్థ ఇంజినీర్ సిహెచ్.బాబురావు సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి గోపాల కృష్ణ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి జివి.సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఇంధన పరిరక్షణ,పొదుపు పై అవగాహన సదస్సు రామచంద్రపురం లో నిర్వహించారు. రామచంద్రపురం మున్సిపాలిటీ, మండపేట మున్సిపాలిటీ లలో పని చేస్తున్న పంప్ టెక్నీషియన్స్, పంప్ ఆపరేటర్లకు సంయుక్తంగా, ఇంధన పరిరక్షణ పై అవగాహన, శిక్షణ కార్యమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి వివిధ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, మునిసిపల్ డిఇఇ. డి.దుర్గా ప్రసాద్, రెండు మున్సిపాలిటీల టెక్నీషియన్స్, పంప్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కుల గణన నిర్ణయంపై హర్షం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్రంలో కుల గణన చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై పలు సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. దీనికి సంబంధించి రాష్ట్ర అసెంబ్లీ లో తీర్మానం పెట్టి కుల గణన కి కారకులైన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను జై భారత్ సామాజిక విప్లవ రణభేరి అధ్యక్షులు పిల్లి డేవిడ్ కుమార్ సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని మంత్రికి అందించారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వినతి పత్రం లోని అంశాలను ప్రభుత్వం దష్టి కి తీసుకెళ్తామ న్నారు. కార్యక్రమంలో'రణభేరి' ప్రధాన కార్యదర్శికె.లోక్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాల తొలగింపు తగదు

ప్రజాశక్తి-అమలాపురం

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పట్ల ప్రభుత్వ అధికారులే అవమానించేలా ప్రవర్తించడం తగదని దళిత ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ జయంతి రోజున జిల్లాలో ఐదు అంబేద్కర్ విగ్రహాలను తొలగించడాన్ని నిరసిస్తూ సోమవారం దళిత ఐక్యవేదిక ఛైర్మన్ డిబి.లోక్ ఇంటి వద్ద దళిత ప్రజాసంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి తొలగించిన అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వమే నెలకొల్పాలని విగ్రహాలను దౌర్జన్యంగా తొలగించిన పోలీస్ , రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో విగ్రహాలను నెలకొల్పేంత వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దళిత ప్రజా విద్యార్థి యువజన సంఘాల నాయకులు జంగా బాబురావు, ఇసుకపట్ల రఘుబాబు, పెనుమాల చిట్టి బాబు, సాపే బాలరవి, ములపర్తి సత్యనారాయణ, రేవు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

102 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

పడమర ఖండ్రిక లో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 102 మందికి వైద్య పరీక్షలు చేశారు. పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్న కుమారి, డాక్టర్ జె.అనూజ ప్రియాంక, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, సూపర్‌వైజర్ పి.సురేష్, సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కాట్రేనికోన

అర్హులైన ప్రతి ఒక్కరికీ వైసిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తుందని ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పేర్కొన్నారు. గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అమలాపురం ఎంపీ చింతా అనురాధతో కలిసి కాట్రేనికోన సచివాలయం త్రీ పరిధిలోని వేట్లపాలెం, జిల్లెల్లవారి పేట, బులవారి పేట, చెంచుల గురువు ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాలెపు లక్ష్మీ ధర్మారావు, సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. సోమవారం గడప..గడపకూ.. మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుమ్మిలేరులో సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో

వేట్లపాలెంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎంపి, ఎంఎల్ఎ

ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి, సొసైటీ ఛైర్మెన్లు నెక్కంటి బుజ్జి, మోటుపల్లి వెంకన్న, నల్లి రాజు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** ఇమ్మిడివరప్పాడులోని సర్పంచ్ రేలంగి దుర్గారావు ఆధ్వర్యంలో సోమవారం మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ తో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ళ రమేష్ బాబు, అమలాపురం మండల కో ఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్ రాజు కలిసి గడప.. గడపకూ కార్యక్రమంలో పాల్గొన్నారు. **మండపేట** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. ఏడిదలో సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైసిపి గ్రామ కన్వీనర్ పలివేల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తోట పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసిపి రంపచోడవరం నియోజవర్గ పరిశీలికులు కర్రి పాపారాయుడు, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యుడు కురుపూడి భవాని తదితరులు పాల్గొన్నారు.


ఇమ్మిడివరప్పాడులో గడప..గడపకూ కార్యక్రమం

ఆందోళన కారులతో మాట్లాడుతున్న ఎస్ఐ

నాసిరకం పెట్రోల్, డీజిల్‌పై వాహనదారుల ఆందోళన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆత్రేయపురం రేవులోని పెట్రోల్ బంకులో సోమవారం గ్రామస్తులు వాహనదారులు నాసిరకం పెట్రోల్, డీజిల్ తో వాహనాలు మొరాయిస్తున్నాయంటూ ఆందోళన చేపట్టారు గ్రామానికి చెందిన దండు రాంబాబు రైతు రూ.5 వందలతో డీజిల్ పోయించుకుని తన పొలం వెళ్లేసరికి ట్రాక్టర్ ఆగిపోయింది. దీంతో పెట్రోల్ బంకు నిర్వాహకుడిని అడగగా సరైన సమాధానం చెప్పకపోవడంతో గ్రామస్తులు వాహనదారులు ఆందోళన చేపట్టారు సమాధానం చెప్పే వరకు ఎక్కడి నుంచి వెళ్ళేది లేదంటూ బైఠాయించారు. దీంతో ఎస్ఐ సిహెచ్ సుధాకర్ తన సిబ్బందితో అక్కడికి చేరుకుని వారితో చర్చించి గ్రామస్తుల సమక్షంలో ఐదు లీటర్ల పెట్రోలు, డీజిల్ ఐదు లీటర్ల టిన్నుల్లో పోయించారు తేడాలను సరిచూశారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పెట్రోల్ బంక్ యజమానులకు హెచ్చరించారు.

మడికి వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

పలుచోట్ల చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల సోమవారం చలివేంద్రాలు ఏర్పాటుచేశారు.

ఆలమూరు ప్రతి ఏటా జాతీయ రహదారిపై మడికి సూర్య థియేటర్ వద్ద పెండ్యాల సూర్యనారాయణ కుమారులు గోపాలకృష్ణ, వెంకట నాగేశ్వ రరావులు సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. చెముడు లంక సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. తమ్మన మాట్లాడుతూ 'ప్రజాశక్తి'లో వచ్చిన కథనానికి స్పందించిన దాతలను అభినందిఒచారు. కార్యక్రమంలో పెండ్యాల చిన్న, దొండపాటి చంటి, సుంకర శ్రీను, పామర్తి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** పట్టణంలో పుర పాలక సంఘ కార్యాలయం ఎదుట వేసవిలో ప్రజల సౌకర్యార్థం చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఛైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి దీనిని ప్రారంభిం చారు. కార్యక్రమం లో వైస్ ఛైర్ పర్సన్లు కొలమూరి శివాజీ, చింతపల్లి నాగేశ్వర రావు ఇతర సభ్యులు, పురపాలక సంఘ డిప్యూటీ ఎజిక్యూటివ్ ఇంజినీర్ డి.దుర్గా ప్రసాద రావు, సిబ్బంది పాల్గొన్నారు.

పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

మహనీయుల ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మహాత్మా జ్యోతిరావ్ పూలే, అంబేద్కర్ వంటి మహనీయులు ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు పేర్కొన్నారు. ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జెడ్‌పి ఉన్నత పాఠశాల వద్ద సోమవారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి గంటా సూర్యచంద్రరావు అధ్యక్షతన జరిగింది. హైస్కూల్ హెచ్ఎం వీధి సురేష్ బాబు పూలే విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పాఠశాల ఛైర్మన్ రేవు సొరెడ్డి, స్టాఫ్ సెక్రెటరీ ఆకుల వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంటా సురే ష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

లోకేష్ వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-అయినవిల్లి

దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యలను పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయేల్ ఖండించారు. సోమవారం వారు మాట్లాడుతూ దళితులకు నారా లోకేష్ క్షమాపణ చెప్పాలని, అతనిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం లోకేష్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. **అమలాపురం** బిసిలకు రాజ్యాంగ హక్కులు కల్పిస్తానంటూ టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న ప్రకటనలు బూటకమని ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ అన్నారు. వైసిపి కార్యాలయం వద్ద విలేకరులతో ఆయన మాట్లా డుతూ బిసిలంతా సిఎం జగన్‌తోనే ఉన్నారని తెలిపారు. బిసిలకు చంద్రబాబు ఇచ్చే రక్షణ అవసరంలేదన్నారు. సమావేశంలో వైసిపి నేతలు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

ఇటీవల ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జొన్నాడకు చెందిన జనసైనికులు పాము అజయ్, మిత్తిన బాలాజీ, చౌటుపల్లి నాగేంద్రలను సోమవారం నియోజకవర్గ జనసేన అధ్యక్షులు బండారు శ్రీనివాసు కలిసి పరామర్శించారు. వైద్య ఖర్చులు నిమిత్తం గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.30వేల సాయం అందించారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

పంటలో అధిక దిగుబడులు సాధించాలంటే ప్రతి రైతు భూసార పరీక్షల పై అవగాహన పెంపొం దించు కోవాలని ఎడిఎ ఎస్‌జెవి.రామ్మో హనరావు అన్నారు. మాచవరం ఆర్‌బికె నందు సోమవారం వ్యవసాయాధికారి సిహెచ్ డి .విజయ్ కుమార్ అధ్యక్షతన గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులకు మట్టి నమూనా సేకరణ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతు కమతంలో 10 నుంచి 12 చోట్ల మట్టిని వీ ఆకారంలో 15 సెంటీమీటర్ల లోతు మట్టిని సేకరించాలన్నారు. భూసార పరీక్షలు ద్వారా అవసరమైన ఎరువులు మోతాదులో వాడి అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. ఒక్కో రైతు భరోసా కేంద్రం పరిధిలో మూడు నమూనాలు చొప్పున మండల పరిధిలో 50 నమూనాలు సేకరించి సామర్లకోట పరీక్షల కేంద్రానికి పంపాలని తెలిపారు. ఎఇఒ దుర్గారావు, విఎఎలు, విహెచ్ఎ లు పాల్గొన్నారు.

వెంకటాయపాలెంలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

వెంకటాయ పాలెం గ్రామంలో గల వీరేశ గుళ్ళు కాలనీలో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి సోమవారం ప్రారంభించారు. ఎంతో కాలం గాలో ఓల్టేజి సమస్య ఉండటంతో ఈ విషయాన్ని మంత్రి వేణుగోపాలకష్ణకు దృష్టికి తీసుకువెళ్లి కొత్త ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయించుకున్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ను ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపిఇడిసి డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, మాజీ ఎంపిటిసి రవికుమార్, వైసిపి నాయకులు ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు. సమస్యను పరిష్కరించిన సర్పంచ్ను ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు.

ప్రారంభిస్తున్న సర్పంచ్ సతీష్ కుమారి

సుబ్రహ్మణ్యం సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - అంబాజీపేట

హైస్కూల్లో సుబ్రహ్మణ్యాన్ని సత్కరిస్తున్న దృశ్యం

గంగలకుర్రు అగ్రహారం హైస్కూల్ హెచ్ఎంగా పనిచేసిన బొరుసు వీర వెంకట సుబ్ర హ్మణ్యం సేవలు అభినంద నీయమని సర్పంచ్ దొంగ నాగేశ్వ రరావు అన్నారు. సుబ్రహ్మ ణ్యం జిల్లా కమ్యూనిటీ మొబై లైజింగ్ అధికారిగా బదిలీ అయిన సందర్భంగా సోమవారం హైస్కూల్ హెచ్ఎం ఎంఎస్ఎస్.కుమార్ అధ్యక్షతన గ్రామ నాయకులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హైస్కూలను నాడు నేడు పనులతో పాటు విద్యార్థుల విద్యాభివద్ధి చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు విత్తనాల దుర్గాభవాని, ఆర్‌బికె ఛైర్మన్ ఎంఎం. శెట్టి, రాయుడు షణ్ముఖ, కృష్ణ మహేష్, సమగ్ర శిక్ష ఫైనాన్స్ అధికారి జి.ప్రవీణ్ కుమార్, జిల్లా హెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మోకా ప్రకాష్, రిటైర్డ్ గెజిటెడ్ హెచ్ఎం ముసిని సత్యనారాయణ, పేరెం ట్స్ కమిటీ ఛైర్మన్ మట్టపర్తి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-మండపేట

అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండపేట అగ్నిమాకు అధికారి జె. హనుమంతరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక విజయలక్ష్మి నగర్ లోని శశి స్కూల్ అగ్నిమాపక సిబ్బంది మార్క్ డ్రిల్ నిర్వహించారు.

అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఆత్మీయ సభ విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

మైనార్టీ బిసిల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ బిసిసేన నాయకులు యాట్ల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పట్టణం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లోఆయన మాట్లాడుతూ ద్రాక్షారామ లో వాసవి కల్యాణ మండపం లో ఈ నెల 21న ఈ సభను నిర్వహించ నున్నామని అన్నారు. నియోజకవర్గం లో ఉన్న మైనార్టీ బిసిలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కానీల వీరభద్రరావు, గౌరవ అధ్యక్షులు కొట్టువాడ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆధార్ తప్పనిసరి

ప్రజాశక్తి - ఆలమూరు

ఆరు ఏళ్ల లోపు చిన్నారులకు ఆధార్ నమోదు తప్పనిసరి అని ఎంపిడిఒ కె.జాన్ లింకన్ అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఆధార్ నమోదులపై సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండల పరిధిలో మొత్తం 4187 మంది చిన్నారులకు ఇప్పటివరకు ఆధార్ నమోదు కాలేదన్నారు. శిశువు పుట్టిన తొలి రోజు నుంచే ఆధార్ కార్డు పొందవచ్చునన్నారు. ఈనెలాఖరుకు సచివాల యంలో నిర్వహించే మొబైల్ ఆధార్ కేంద్రాల వద్ద తల్లిదండ్రులు తమ పిల్లల చిన్నారులకు ఆధార్ నమోదు చేయించుకోవాలన్నారు.

సంక్షేమ పాలనే సిఎం జగన్ లక్ష్యం

ప్రజాశక్తి-మండపేట

సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యమని ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. పట్టణంలోని 20వ వార్డు వైఎస్ఆర్ కాలనీలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం సోమవారం జరిగింది. ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లతో కలిసి కాలనీ ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాలన వివరించారు. **ఉప్పలగుప్తం** విలసవిల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ సొత్తును పరిశీలిస్తున్న ఎస్పి సతీష్ కుమార్

16 చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్

రూ. 44 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో చోరీలు చేస్తూ 16 కేసుల్లో నిందితుల్లగా ఉన్న ఇద్దరు ఘరానా దొంగలను అరెస్టు చేసి రూ.44 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నామని ఎస్పి ఎస్.సతీష్ కుమార్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. గతంలో పలు దొంగతనం కేసుల్లో నేరస్థులైన షేక్ అజీజ్, ఎడ్ల ఉమా సూర్య వెంకట రాజేష్‌లు జైలుకు వెళ్లివచ్చినా తీరు మారకుండా వరస దొంగతనాలు చేస్తూనే ఉన్నారన్నారు. పెద్దాపురం డిఎస్‌పి ఎస్ మురళీ మోహన్ నేతృత్వంలో, జగ్గంపేట సిఐ సూరి అప్పారావు, గండేపల్లి ఎస్‌ఐ గణేష్ కుమార్ బృందం గత కొంతకాలంగా చోరీలకు పాల్పడుతున్న వీరిని పక్కా ప్లాన్ ప్రకారం అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. గండేపల్లి, అన్నవరం, పిఠాపురం రూరల్, ఏలేశ్వరం, అనపర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో 14 కేసుల్లో వీరు నిందితులుగా ఉన్నారని, ఆయా ప్రాంతాల పరిధిలో రూ.2,40,000 రికవరీ చేయడంతో పాటు మరో రెండు కేసుల్లో 1/2 కేజీ బంగారం,11.850 కేజీల వెండి, విదేశీ కరెన్సీ కలిపి మొత్తంగా రూ.44 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి తెలిపారు. వీరిని పెద్దాపురం జెఎఫ్‌సిఎం కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ముద్దాయిలను పట్టుకునేందుకు కృషి చేసిన పలువురు పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి పి.శ్రీనివాస్, డిఎస్పి మురళీకృష్ణారెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

రెండు బైకులు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - యానాం

యానాం-దరియాలతిప్ప రహదారిలో సోమవారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయస్థితిలో ఉన్నట్టు యానాం ట్రాఫిక్ స్టేషన్ ఎస్‌ఐ పువ్వల వీరభద్ర స్వామి తెలిపారు. సావిత్రినగర్ నుంచి యానాం వైపు వెళుతున్న బుల్లెట్, యానాం నుంచి గాడిమొగ వెళుతున్న గ్లామర్ బైకులు రెండూ స్థానిక దరియాలతిప్ప గాయత్రి రైసుమిల్లు ఎదురుగా ఢీ కొనడంతో గ్లామర్ నడుపుతున్న సంగాడి సురేష్ ముఖానికి, చేతులకు తీవ్రగాయాలయ్యాయన్నారు. స్థానికులు సురేష్ కుమార్ ను యానాం ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సను అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్సకోసం కాకినాడ జిజిహెచ్ కు తరలించారు. అదేవిధంగా బైకుల వెనుక కూర్చుని ఉన్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వీరభద్రస్వామి తెలిపారు.

పోక్సో కేసులో వ్యక్తికి పదేళ్ల జైలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

నేరం రుజువు కావడంతో పోక్సో కేసులో నిందితునికి పదేళ్ల జైలు, రూ.2వేల జరిమానా విధిస్తూ పోక్సో స్పెషల్ కోర్ట్ జడ్జి ఎల్.వెంకటేశ్వర రావు సోమవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇవి.. 2019లో మైనర్ బాలికకు వరసకు సొంత బాబాయ్ అయిన పొట్నూరు సత్తిరాజు ఆ బాలికకు చాక్లెట్ ఇస్తానని చెప్పి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటనపై బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజమహేంద్రవరం వన్‌టౌన్‌లో కేసు నమోదైంది. తదుపరి జరిగిన విచారణ నందు జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు వాదనలు వినిపించారు. కేసు విచారణ అనంతరం నిందితునిపై నేరం రుజువు అయినందున పై విధంగా శిక్ష, జరిమానా విధిస్తూ పోక్సో స్పెషల్ కోర్ట్ జడ్జి ఎల్. వెంకటేశ్వర రావు వెలువరించారు.

ట్రాక్టర్ అపహరణ

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల పరిధిలోని పల్లంకుర్రు గ్రామానికి చెందిన వాసంశెట్టి శ్రీనివాసుకు చెందిన ట్రాక్టరు,ట్రక్కు అపహరణ గురైనట్లు పోలీస్ స్టేషన్లో సోమవారం పిర్యాదు చేశారు. ట్రాక్టరును శ్రీనివాస్ గత మూడు నెలల క్రింతం కొనుగోలు చేశారు. వృత్తి రీత్యా డ్రైవర్ కావడంతో శ్రీనివాస్ వేసవి కాలంలో ట్రాక్టరుకు పనులు ఉంటాయనే ఉద్దేశ్యంతో ట్రాక్టరును కొనుగోలుచేశాడు. ఈ ఘటనపై కసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు.

చోరీ కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-అమలాపురం

పంట పొలాల్లో, ఆక్వా చెరువుల వద్ద రైతులు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లను చోరీ చేస్తున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లాకు చెందిన తాడి రమేష్, కన్నె పాముల బాబు రమేష్, ముమ్మిడివరపు శీను అల్లవరం మండలం గుండిపూడి, మొగలమూరు అమలాపురం టౌన్ పరిసరాలలో 11 విద్యుత్ మోటర్లు దొంగతనం చేసి అమ్మడానికి సిద్ధంగా ఉన్నారు. అల్లవరం ఎస్‌ఐ ఎల్.శ్రీను నాయక్ సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 11 మోటర్లను స్వాధీన పరుచుకొని రిమాండ్ కు పంపినట్లు ఎస్ ఐ తెలిపారు.

అదుపు తప్పిన లారీ

ప్రజాశక్తి-గోపాలపురం

లారీ అదుపుతప్పి చెట్టును ఢీకొని లంకలోకి దూసుకెళ్లిన సంఘటన సోమవారం గోపాలపురం శివారులో చోటుచేసుకుంది. తెలంగాణ నుంచి విశాఖ ఐరన్ లోడు తెచ్చేందుకు భారీ కంటైనర్ లారీ వెళుతోంది. గోపాలపురం శివారు ఇటుకల బట్టీలు సమీపంలో వచ్చేసరికి తెల్లవారుజామున డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతో లారీ అదుపుతప్పి చెట్టును ఢీ కొని లంకలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ దుర్గాప్రసాద్‌కు గాయాలు కావడంతో గోపాలపురం సిహెచ్ కు తరలించారు. అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించారు. మరొక డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

యానాం వార్తలు

ఎంఎల్ఎ అశోక్‌కు వినతి పత్రం అందిస్తున్న సుబ్బలక్ష్మి

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాలపేట గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కనకాలపేట మహిళా అధ్యక్షురాలు మాగాపు సుబ్బలక్ష్మి ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోకుని కలిసి సోమవారం వినతి పత్రం అందించారు. కనకాల పేట గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, మరో అంగన్‌వాడీ సెంటర్, పశువుల ఆసుపత్రి, రోడ్లు, డ్రైనేజీలు మరమ్మతులు నిర్మాణం, డ్వాక్రా మహిళలకు ఋణాలు, వికలాంగులకు పెన్షన్లు, పసుపు నుంచి ఎరుపు రేషన్ కార్డుకు మార్పు, యువతకి ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతి పత్రంలో ఆమె పేర్కొన్నారు..

రొయ్యల చెరువులు పరిశీలన

యానాం నియోజకవర్గంలో కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ రిజిస్ట్రేషన్ కొరకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఉప్పునీటి రొయ్యలు చెరువులను ఆర్ఎఓ మునిస్వామి మత్స్యశాఖ సిబ్బందితో కలిసి సోమవారం పరిశీలించారు.

మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్నిమాపక వారోత్సవాల ర్యాలీ

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా యానాం అగ్నిమాపక సిబ్బంది సోమవారం ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రమాదాల నివారణకు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను వ్యాపారస్తులకు, పెట్రోల్ బంకుల సిబ్బందికి, ప్రజలకు వివరించి, భద్రతపై కరపత్రాలను పంచారు.

గ్రాడ్యుయేషన్ డ్రెస్ కోడ్ లో చిన్నారులు

ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే

స్థానిక నారాయణ ఇ టెక్నో పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాజేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో అమలాపురం జోనల్ ఎజిఎం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. చిన్నారులకు ఆటలు పోటీలు నిర్వ హిం చారు. గ్రాడ్యుయేషన్ డ్రెస్ కోడ్ ధరించిన ఓవిద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లను అంద జేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ టి లక్ష్మీప్రియ, రామ తులసి, ఎస్ సీతారామమూర్తి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఫ్లెక్సీల చించివేత

ప్రజాశక్తి-ముమ్మిడివరం

అంబేద్కర్ ఫ్లెక్సీనలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. వివరాలుఇ వి.. అంబేద్కర్ జయంతికి ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని 19 వ వార్డు పరిధిలో హైవేకు ఆనుకుని ఏర్పాటుచేసిన 2 ఫ్లెక్సీలు, మెయిన్ రోడ్ దగ్గర పెద్ద వంతెన దగ్గర పెట్టిన ఫ్లెక్సీలు గుర్తు తెలియని వ్యక్తులు చించి వేశారని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ముగ్గురు అనుమానితులు పట్టుకొని విచారిస్తున్నామని ఎస్‌ఐ సురేష్ బాబు తెలిపారు

సర్వేపల్లికి ఘన నివాళి

ప్రజాశక్తి-మండపేట

సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి స్థానిక సంగమేశ్వర కాలనీలో ఎంపిపి పాఠశాల్లో సోమవారం నిర్వహించారు. హెచ్ఎం చిట్టూరి వెంకట శ్రీధర్, విద్యార్థులు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు సర్వేపల్లి అని అన్నారు

సుభద్ర కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

ఇటీవల మరణించిన మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇనుమర్తి వీర సుభద్ర కుటుంబాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి సోమవారం పరామర్శించారు. ఆమె కుటుంబ సభ్యులకు సాను భూతి తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్‌పర్సన్ పి.గణేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

'ఇసుక, మట్టి గురించి మాట్లాడే అర్హత ఎంఎల్‌ఎకు లేదు'

ప్రజాశక్తి-మండపేట

ఇసుక, మట్టి గురించి మాట్లాడే అర్హత ఎంఎల్‌ఎకు లేదని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్‌లతో కలసి తోట మాట్లాడుతూ తాతపూడి ఇసుక ర్యాంపులో అక్రమ తవ్వకాలు జరిగితే వాటిని అడ్డుకోవడంలో భాగంగా ప్రతిపక్షాలకు ధర్నా చేసే హక్కు ఉందన్నారు. అయితే తవ్వకాలకు అనుమతులు లేకుంటే ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. మట్టి తవ్వకాలలో తనకు వాటావుందని చెబుతున్న ఆయనకు మట్టితవ్వకాల లెక్కలన్నీ తెలుసనీ ఆయన బంధువు వద్ద నేటికీ లెక్కల పుస్తకాలు ఉన్నాయన్నారు. పూలే విగ్రహం తొలగింపులో కొందరు రాజకీయం చేయాలని చూశారని అయితే విగ్రహం ఏర్పాటుతో వారికా అవకాశం దొరకలేదన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు శెట్టి నాగేశ్వరరావు, పంపన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

సర్పంచ్ అరుణకు ఘన సన్మానం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

పేరూరు గ్రామ సర్పంచ్ దాసరి అరుణ డేవిడ్ ని సోమవారం కొంకాపల్లిలో సూదా గణపతి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ పంచాయితీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల మన్ననలందుకొంటున్నారని సర్పంచ్‌ను అభినందించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ అల్లాడ రమణ, మట్టపర్తి సూర్యనారాయణ, మట్టపర్తి చంద్రరావు, కైరం హరిబాబు, పనసా కొండయ్య, మట్టపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియుకెలో స్టడీ అబ్రాడ్ ఫెయిర్

జ్యోతి ప్రజ్వలనతో స్టడీ అబ్రాడ్ ఫెయిర్‌ను ప్రారంభించిన నజీర్ అహ్మద్, విసి ప్రసాదరాజు, విదేశీ వర్శిటీల ప్రతినిధులు

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి స్కిల్స్ సంస్థ సహకారంతో విదేశీ విశ్వవిద్యాలయాలలో ఎంఎస్ లేదా ఎంబిఎ కోర్సులు చేయాలనుకునే విద్యార్థుల కోసం స్టడీ అబ్రాడ్ ఫెయిర్-2023 సదస్సు నిర్వహించారు. అలూమ్ని ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఎపిఎస్ సిహెచ్) సెక్రటరీ ప్రొఫెసర్ వై.నజీర్ అహ్మద్ ముఖ్యఅతిథిగా, ఉపకులపతి జివిఆర్.ప్రసాదరాజు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.

డిఎపి కెవిఎ. మురళీకృష్ణ అధ్యక్షత వహించి స్వాగతం పలికిన కార్యక్రమంలో రెక్టార్ కెవి. రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఒఎస్‌డి డి.కోటేశ్వరరావు, డైరెక్టర్ అడ్మిషన్స్ కె. పద్మరాజు, ఐఐఐపి అండ్ టి డైరెక్టర్ జి.యేసురత్నం, ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ఎస్. శివనాగరాజు, అపి స్కిల్స్ ఎండి పి.వి. రావు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వై.నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఉన్నత విద్యలో చేపడుతున్న సంస్కరణల్లో భాగంగా జెఎన్‌టియుకె, అప్ స్కిల్స్ సంస్థ సహకారంతో చేపట్టిన స్టడీ అబ్రాడ్ ఫెయిర్ విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విదేశాలల్లో ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థుల ట్యూషన్ ఫీజును ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా చెల్లిస్తోందన్నారు. స్టడీ అబ్రాడ్ ఫెయిర్లో టాప్ 200 ర్యాంకింగ్‌లో ఉన్న విదేశీ విశ్వవిద్యాలయాల్లో విద్యనభ్యసించే అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ ం పర్చుకోవాలన్నారు. ఉపకులపతి ప్రసాదరాజు మాట్లాడుతూ స్టడీ అబ్రాడ్ ఫెయిర్ - 2023 కార్యక్రమం రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జెఎన్‌టియుకెలో నిర్వహించి ఆసక్తిగల విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాలలో స్పాట్ అడ్మిషన్లు కల్పించి, స్కాలర్షిప్లు కూడా అందజేయనున్నట్టు తెలిపారు.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్, లాత్వియా తదితర దేశాలకు చెందిన ప్రముఖ యూనివర్శిటీల ప్రతినిధులు స్టడీ అబ్రాడ్ ఫెయిర్‌లో పాల్గొని విద్యార్థులకు ఎంఎస్, ఎంబిఎ కోర్సులపై వివరించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ భవనంలో విదేశీ విశ్వవిద్యాలయాలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను అతిథులు ప్రారంభించగా విద్యార్థులకు విదేశీ యూనివర్శిటీల ప్రతినిధులు కోర్సులపై వివరించారు కార్యక్రమంలో వర్శిటీ డైరెక్టర్లు, విభాగాధిపతులు, విదేశీ యూనివర్శిటీల ప్రతినిధులు, జెఎన్‌టియుకె, అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్స్, 2500 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యదేవుని బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - అన్నవరం

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ ఆజాద్

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి కల్యాణోత్సవాలు ఈనెల 30 నుండి వారం రోజులపాటు జరిగే కళ్యాణ్ ఉత్సవాలకు వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని దేవస్థానం ఇఒ ఎస్ ఆజాద్ అధికారులకు సూచించారు. సోమవారం దేవ స్థానం అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో తీసుకునేందుకు రత్నగిరిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా విచ్చేసే వేలాదిమంది యాత్రికులకు తగ్గట్టుగా, అన్నవరం కొండపై ట్రాఫిక్ అంత రాయం లేకుండా ప్రముఖుల వాహనాలు, దేవస్థానం బస్సులు, ఆటోలు తప్ప మిగిలిన ఏ వాహనమైన కొండ దిగువన పార్కింగ్ చేసేలా పోలీస్ శాఖ సహాయంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. కల్యాణం రోజున కళ్యాణ్ రోజున వేదిక వద్ద కల్యాణ మహెూత్సవాన్ని తిలకించేందుకు ప్రము ఖులతోపాటు పోటీ పడకుండా, అందరూ లైవ్ ద్వారా వీక్షించేందుకు ఎల్ఇడి స్క్రీన్లు వివిధ ప్రదేశాల వద్ద ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్య కూడళ్లలో ఆరోగ్య శిబిరాలు, రైల్వే స్టేషన్ వద్ద బస్ స్టేషన్ వద్ద టోల్గేట్ వద్ద బస్సులు ఎక్కే సమయాల్లో ఎటువంటి దొంగతనాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సహకారం, ఆయా ప్రదేశాలలో మెగా కెమెరాలతో పాటు బస్సుల్లో కూడా అప్రమత్తం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. మే ఒకటో తేదీన జరిగే సత్యదేవుని కల్యాణ వార్షికోత్సవం రోజున వీక్షించే భక్తులు అపరిమిత సంఖ్యలో వచ్చిన వారందరికీ స్వామి వారి ముత్యాల తలంబ్రాలతో పాటు ప్రసాదాన్ని తొడ తొక్కుడు లేకుండా ప్రతి భక్తునికి అందించే విధంగా వివిధ కౌంటర్ల ద్వారా అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు అదే విధంగా వారం రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు స్వామివారి ఊరేగింపు ఉత్సవాలు కొండ దిగువన నిర్వహించే క్రమంలో ఊరిలో నుంచి వెళ్లే భారీ వాహనాలన్నీ బైపాస్ మీదుగా మళ్లించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. కొండపైన కొండ దిగువన ఆరోగ్య శిబిరాలతో పాటు 108 వాహనం, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు ముఖ్యంగా స్వామి ఊరేగింపు రోజుల్లో గ్రామంలో మద్యం దుకాణాలు ఎక్సైజ్ శాఖ సహకారంతో తెరవకుండా చర్యలు తీసుకుంటామన్నారు సమావేశంలో ఎసి రమేష్ బాబు దేవస్థానం పాలక మండల సభ్యులు, ప్రత్తిపాడు సిఐ కిషోర్ బాబు, అన్నవరం ఎస్‌ఐ సోభన్ కుమార్ జిల్లాలోని వివిధ శాఖల అధికారులు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు

రత్నగిరిపై వసతి, సేవలకు ఆన్‌లైన్ సౌకర్యం

అన్నవరం దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ఇక నుంచి వసతి గదులు, స్వామివారి సేవలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సౌకర్యాన్ని యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలని దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్ తెలిపారు. కొండపైన సత్యదేవుని బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లపై సోమవారం జిల్లాలోని వివిధ వివిధ శాఖలతో నిర్వహించిన సమీక్షా సమా వేశంలో ఇఒ ఆజాద్ ఆన్‌లైన్ సేవలకు సంబంధించిన వివరాలు వెల్లడిం చారు. దేవస్థానంలో ఉన్న వసతి గదులలో 50 శాతం గదులు, స్వామి సేవలకు కూడా 50 శాతం రిజర్వేషన్ చేసుకోవచ్చని తెలిపారు. www.aptemples.ap.gov.in దేవస్థానం వెబ్సైట్ ద్వారా ఆన్‌లైన్ సేవలు రిజర్వు చేసుకునే విధానం తక్షణమే అమల్లోకి వస్తుందని ఇఒ ఆజాద్ స్పష్టం చేశారు అయితే గతంలో కూడా పై అంశాలకు సంబంధించి వసతి గదులకు 15 శాతం ఆన్‌లైన్ రిజర్వ్ చేసు కోవచ్చు అని వెబ్ సైట్ ఇచ్చి బ్లాక్‌లో పెట్టడం , పెళ్లిళ్ల సీజన్లో వెబ్‌సైట్ తొలగించడం వంటి ఇబ్బందులు ఉండేవని ఆరోపణలు ఉన్నాయి.

రహదారి ఆధునికీకరణకు శంకస్థాపన

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం నగర పంచాయతీ నందు బాలయోగేశ్వర్ల గుడికి వెళ్లే రోడ్డు ఆధునికీకరణకు నగర పంచాయతీ చైర్మన్ కె.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీ చింతా అనురాధ, ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ సోమవారం శంకుస్థాపన చేసినారు. కార్యకమానికి పంచాయతీ రాజ్ స్టేట్ సెక్రటరీ పెన్మత్స చిట్టిరాజు , స్టేట్ సేవాదళ్ సెక్రెటరీ వేగిరౌతు రాజబాబు, మండలం ఎంపిపి కోలా గంగాభవాని, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కొత్తపేట బిళ్లకుర్రులో డ్రెయిన్ నిర్మాణానికి, తరిట్లవారి పేట నందు అంగన్ వాడీ బిల్డింగ్ ఆధునికీకరణ పనులకు ఎంపిపి మార్గాన గంగాధర్ సోమవారం శంకుస్థానచేశారు. అనంతరం జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గూడపాటి ప్రవీణ్ కుమార్, సర్పంచ్ నెల్లి లక్ష్మీపతి, ఎంపిటిసి సభ్యులు బొక్క నాగరాణి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు పూడిక పనులు ప్రారంభం

ప్రజాశక్తి - కొత్తపేట

బిళ్లకుర్రు గ్రామంలో చెరువు పూడిక (అమృత్ సరోవర్) పనులను ఎంపిపి మార్గాన గంగాధర్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ నెల్లి లక్ష్మీపతి, గూడపటి ప్రవీణ్ కుమార్, ఎంపిటిసి సభ్యులు బి.నాగరాణి, చిత్రపు ఆనందబాబు, కాకర సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, రావిమెట్ల గ్రామం, డి.నెం.1-95, కాపురస్తులు, **జవ్వాదుల శివకుమార్, తండ్రి: ఏడుకొండలు** అను నాయొక్క **పాస్‌పోర్టు నెం.ఎస్8821687** ది.10.04.2023న బండి మీద నిడదవోలు నుంచి కంసాలిపాలెం వెళ్ళే దారి మార్గంలో నా యొక్క పాస్ పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

జవ్వాదుల శివకుమార్, తండ్రి: ఏడుకొండలు

ఫోన్: 8919367940

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: తణుకు

ఓ.ఎస్.నెం. 697/2022

బిట్వీన్:

కోమట్లపల్లి సుధాకర్ చౌదరి ...వాది

మరియు

యర్రంశెట్టి రమణ ...ప్రతివాది

వాది దాఖలు చేసిన పబ్లికేషన్

పై నంబరు గల దావాలో ప్రతివాది అయిన యర్రంశెట్టి రమణ, భర్త: రామకృష్ణ, డో.నెం.3-10/1, జమ్మిచెట్టు వీధి, మద్దూరు గ్రామం, నిడదవోలు మండలం, తూ॥గో॥జిల్లా వారు పై కోర్టులో ది. **28-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని, మీ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును.** లేని ఎడల సదరు దావాను ఏకపక్షంగా విచారణ జరుపుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

టి.నెహ్రూ

తణుకు, 17-4-23. అడ్వకేట్, తణుకు, ప॥గో॥జిల్లా. సెల్: 94416 87559

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి అనపర్తి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం. 225 ఆఫ్ 2021

బిట్వీన్:

నిమ్మలపూడి శ్రీనివాసప్రసాద్ ...వాది

అండ్

వుండవిల్లి అర్జునుడు (డైడ్) & వగైరా ...ప్రతివాదులు

టు: డి-4: చావా విజయ లక్ష్మి, భర్త: దొరబాబు, వయస్సు సుమారు 28 సం॥లు, గృహిణి, సాకిన, డో.నెం.4-48, వడిసలేరు గ్రామం, రంగంపేట మండలం, కాకినాడ జిల్లా, A.P.

మీరు శ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఓ.ఎస్.నెం.225 ఆఫ్ 2021లో 4వ ప్రతివాది అయి వున్నారు. పై దావాలో కోర్టు వారు మీకు ఎన్ని సార్లు సమన్లు పంపినను, తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, మీకు శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. పై దావా పై మీకు ఎటువంటి అభ్యంతరములు వున్నను, మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని **ది.20-04-2023, ఉదయం 10:30 గంటలకు సదరు కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను.** లేనిచో మీ పరోక్షమున దావాను కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.

S.SATYANARAYANA (S.S.N)
Advocate & Notary,
Z.Medapadu, Z.Medapadu.
17-04-23. Cell: 94927 79211

IN THE HONOURABLE COURT OF THE DISTRICT CONSUMER COMMISSION AT SRIKAKULAM.
C.C No. 03/2023

Between: Cheruku Sujatha and another --Complainants

And:
ALTURIMA INFRA Pvt., Ltd., represented by its Proprietor cum Managing Director. --Opposite party

To,
Opposite party :
ALTURIMA INFRA Pvt., Ltd., represented by its Proprietor cum Managing Director, situated at House No: 73-12-4, 1st Floor, Prime Towers,Near Municipal School, Narayana puram, Rajhamundry-533101

NOTICE

Please take this notice that the above matter is posted to **01/05/2023** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court on **01/05/2023 at 10.30 A.M.,** either in person or through an Advocate without fail and file your objections if any, otherwise the matter will be decided in your absence.

By Court Order

I.DHANUNJAYARAO
Advocate for Complainants
Srikakulam. Cell: 9247559056

Notice Publication
In The Court Of The 3rd Addl. District Judge :: E.G. :: Kakinada
I.A.No. 140/2022
O.S.No. 4/2021

Between:
Venna Vijaya Chakravarthi
...Petitioner /Plaintiff
AND
1) Beeraka Lakshmi Parvathi and Others
...Respondents /Defendants

TO: 7th Respondent:
Thokkala Manasa, W/o. Raghunanda babu, D/o. Munamaa Lakshmi Narayana, Flat No. 303, Swathi Sai Classic Apartment, Krishna Nagar, Guntur Town, Guntur Mandal, Guntur District.

The Petitoner filed above petition praying Hon'ble Court to add you as 7th defendant as legal heir of deceased 4th defendant in above suit. Take Notice that You are hereby directed to appear before **above Hon'ble Court on 25-04-2023 at 10:30 A.M.** to submit your answer. Otherwise the matter will be decided in your absence. This notice was issued as per the Order of Hon'ble Court, through this paper publication.

D.V.SS.RAMACHANDRARAO
V.KONDALARAO, Advocates,
Peddapuram. Cell: 99856 91536

Notice Publication
In The Court Of The 3rd Addl. District Judge :: E.G. :: Kakinada
I.A.No. 138/2022
O.S.No. 4/2021

Between:
Venna Vijaya Chakravarthi
...Petitioner /Plaintiff
AND
1) Beeraka Lakshmi Parvathi and Others
...Respondents /Defendants

TO: 7th Respondent:
Thokkala Manasa, W/o. Raghunanda babu, D/o. Munamaa Lakshmi Narayana, Flat No. 303, Swathi Sai Classic Apartment, Krishna Nagar, Guntur Town, Guntur Mandal, Guntur District.

The Petitoner filed above petition praying Hon'ble Court to condone the delay of 72 days in filing petition to set aside abatement petition. Take Notice that You are hereby directed to appear before **above Hon'ble Court on 25-04-2023 at 10:30 A.M.** to submit your answer. Otherwise the matter will be decided in your absence. This notice was issued as per the Order of Hon'ble Court, through this paper publication.

D.V.SS.RAMACHANDRARAO
V.KONDALARAO, Advocates,
Peddapuram. Cell: 99856 91536

Notice Publication
In The Court Of The 3rd Addl. District Judge :: E.G. :: Kakinada
I.A.No. 139/2022
O.S.No. 4/2021

Between:
Venna Vijaya Chakravarthi
...Petitioner /Plaintiff
AND
1) Beeraka Lakshmi Parvathi and Others
...Respondents /Defendants

TO: 7th Respondent:
Thokkala Manasa, W/o. Raghunanda babu, D/o. Munamaa Lakshmi Narayana, Flat No. 303, Swathi Sai Classic Apartment, Krishna Nagar, Guntur Town, Guntur Mandal, Guntur District.

The Petitoner filed above petition praying Hon'ble Court to set aside abatement caused in the suit in view of death of 4th defendant. Take Notice that You are hereby directed to appear before **above Hon'ble Court on 25-04-2023 at 10:30 A.M.** to submit your answer. Otherwise the matter will be decided in your absence. This notice was issued as per the Order of Hon'ble Court, through this paper publication.

D.V.SS.RAMACHANDRARAO
V.KONDALARAO, Advocates,
Peddapuram. Cell: 99856 91536

దావా ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం జుడిషియల్ ఫస్ట్ క్లాసు మెజిస్ట్రేట్ మరియు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: పెద్దాపురం

ఓ.ఎస్.నెం. 221/2022

వాది: పదం బంగారం

అండ్

ప్రతివాది: గోలి శేషగిరిరావు

ప్రతివాది: గోలి కృష్ణమూర్తి గారి కుమారుడు శేషగిరిరావు, 43 వయస్సు, వ్యాపారం, పెదపూడి, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావా పరిహారం నిమిత్తం మీపై కోర్టులో దావా పరిహారం నిమత్తం దావా దాఖలు చేసినారు. సదరు దావాలో కోర్టు నోటీసులు అన్ని మార్లు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు పై దావా ది.24-04-2023కు వాయిదా అయి ఉన్నది. కావున మీరు శ్రీకోర్టు వారి ఎదుట **ది.24-04-2023వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియచేయవలసినదిగా కోరుచున్నాము.** లేనిచో దావా మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

తటవర్తి సత్యనారాయణ
పిటీషనరు తరుపున అడ్వకేట్,
పెద్దాపురం. సెల్: 98865 57091

In The Court Of The IX Additional District Judge Cum Family Court Rajahmundry
F.C.O.P.No. 74 of 2022

Between:
Reddy Lavanya ***...Petitioner***
AND
Reddy Srinivas ***...Respondent***

Respondent:
Reddy Srinivas, S/o. Chandra Sekhar, Hindu, Aged 37 Years, D.No. 3-389, George Peta, Neelapalli Village, Tallarevu Mandal.

Whereas the above named petitioner filed the above petition for maintenance from the respondent. The Case stands posted to **25-04-2023 for your appearance at 10:30 A.M.** before the said court. Take notice that if you fail to appear before the said court on that day, the matter will be proceeded ex-parte in your absence.

R.NAGARAJU
Advocate, D.No. 45-13-6,
Tadithota, Rajahmundry.

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

E.P.No.26/2023, O.S.No.1249/2005

Between:
1) Payasam Satyanarayana (Died)
2) Nukala Satya Rao (Died)
3) Payasam Sony Kumar
4) Payasam Amarnath
5) Nukala Nukalakshmi
6) Nukala Rama Srinivasa Rao
7) Nukala Uma Maheswara Rao
8) Jakkampudi Venkata Vimala Jyothi
...D.H.R's
AND
1) Talluri Rageswari, W/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 64 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
2) Talluri Venkata Rao, S/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 34 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
3) Talluri Lakshmi Saraswathi, S/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 32 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
4) Talluri Mrudula, D/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 29 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
...J.D.R's

పై నెంబరు దావాలో 1,2,3,4 జె.డి.ఆర్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.28-04-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి, 17-4-23. **మద్దూరి సాయిభాస్కర్ శంకర్** అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

E.A.No.9/2023,
E.P.No.26/2023, O.S.No.1249/2005

Between:
1) Payasam Satyanarayana (Died)
2) Nukala Satya Rao (Died)
3) Payasam Sony Kumar
4) Payasam Amarnath
5) Nukala Nukalakshmi
6) Nukala Rama Srinivasa Rao
7) Nukala Uma Maheswara Rao
8) Jakkampudi Venkata Vimala Jyothi
...Petitioners/ D.H.R's
AND
1) Talluri Rageswari, W/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 64 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
2) Talluri Venkata Rao, S/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 34 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
3) Talluri Lakshmi Saraswathi, S/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 32 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
4) Talluri Mrudula, D/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 29 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
...Respondents /J.D.R's

పై నెంబరు పిటీషనులో 1,2,3,4 రెస్పాండెంట్లు /జె.డి.ఆర్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.28-04-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి, 17-4-23. **మద్దూరి సాయిభాస్కర్ శంకర్** అడ్వకేట్, రాజమండ్రి.